ఈ-పేపర్ తెలుగు డైలీ | 8PM

# ఇయ్యాల్టి NEWS

Local 2 GlobaL

https://epaper.eyyaltynews.in/

మంగళవారం 08 సెప్టెంబర్ 2026


## మండపం పెడ్తున్నారా..? ముందే పోలీసోళ్లకు చెప్పాల్సిందే..

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8**



:గణేష్ నవరాత్రులకు హైదరాబాద్ సిటీ రెడీ అవుతుంటే.. మండపాల నిర్వాహకులకు పోలీసోళ్ల నుంచి కీలక ఫర్మాన్ వచ్చింది. మండపం ఎక్కడ పెడ్తున్నారు.. నిర్వాహకులు ఎవరు.. నిమజ్జనం ఎప్పుడు, ఎక్కడ అన్న వివరాలను చివరి నిమిషం దాకా ఆగకుండా ముందే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సీపీ వీసీ సజ్జనార్ సూచించారు. తెలంగాణ పోలీసుల అధికారిక పోర్టల్‌లో పూర్తి డీటెయిల్స్ ఎంటర్ చేయాలన్నారు. ముందస్తు సమాచారం ఉంటే భద్రత, ట్రాఫిక్, నిమజ్జన ఏర్పాట్లను పక్కాగా మేనేజ్ చేయొచ్చని తెలిపారు. గణేష్ ఉత్సవాలకు భారీగా భక్తులు తరలొచ్చే ఛాన్స్ ఉండటంతో నగరంలో స్పెషల్ సెక్యూరిటీ ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీ స్పష్టం చేశారు.



## మంత్రుల శాఖలన్నీ మార్చాలె..

**హైకమాండ్‌కు మహేష్ గౌడ్ షాక్ సలహా!**

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8**

:తెలంగాణ కేబినెట్ విస్తరణ, ప్రక్షాళనపై కాంగ్రెస్‌లో గరం గరం చర్చ నడుస్తుంటే.. పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ చేసిన కామెంట్స్ మరింత హీట్ పెంచినయ్. ప్రస్తుతం ఉన్న మంత్రుల శాఖలన్నీ మార్చాలని తాను హైకమాండ్‌కు సూచించినట్టు ఆయన తెలిపారు. తానొక పీసీసీ అధ్యక్షుడిగా చెప్పాల్సింది చెప్పేశానని.. ఇక డెసిషన్ సీఎం రేవంత్‌రెడ్డి, హైకమాండ్‌దేనన్నారు. తనను మంత్రివర్గంలోకి తీసుకోవాలా.. వద్దా అన్నది కూడా అధిష్టానానికే వదిలేశానని క్లారిటీ ఇచ్చారు. ప్రస్తుతం పీసీసీ చీఫ్‌గా పార్టీని నడిపించడమే తన ముందున్న బాధ్యతని, దాన్ని సక్రమంగా నిర్వహించేందుకు ఫుల్‌గా కష్టపడుతున్నానన్నారు. దీంతో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్‌లో మళ్లీ కాక రేపుతోంది.




# ఫాంహౌస్ ఫైట్..
# పాలిటిక్స్ ఫుల్ హీట్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8:** తెలంగాణ పాలిటిక్స్‌లో ఇయ్యాల మంగళవారం మస్తు గరం గరం సీన్ అయ్యింది. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌రెడ్డి.. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఉద్దేశించి చేసిన వ్యాఖ్యల వివాదం ఇప్పుడు కేసీఆర్ ఎర్రవల్లి ఫాంహౌస్ ముట్టడి దాకా వెళ్లింది. దళితులను అవమానించారంటూ కాంగ్రెస్ ఎస్సీ సెల్, దళిత సంఘాలు ఫాంహౌస్ వైపు కదలడంతో ఎర్రవల్లి పరిసరాలు టెన్షన్‌లో పడ్డాయి.

- ♦ఎర్రవల్లిలో దప్పుల దరువులు..
- ♦బొల్లారంలో అరెస్టుల రచ్చ!
- ♦కాంగ్రెస్ ముట్టడి.. బీఆర్ఎస్ కౌంటర్
- ♦పోలీసుల బందోబస్త్‌తో ఎర్రవల్లి ఎంట్రీ బంద్
- ♦కేటీఆర్, హరీశ్‌రావు అరెస్ట్‌తో హైదరాబాద్‌లో హైడ్రామా...

**దప్పుల దరువుతో దండయాత్ర!**

వెయ్యి మంది దప్పు కళాకారులతో కేసీఆర్ ఫాంహౌస్ ముందు నిరసనకు కాంగ్రెస్ శ్రేణులు బయల్దేరాయి. హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాల నుంచి కార్యకర్తలు ఎర్రవల్లి బాట పట్టారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి కీలక ప్రాంతాల్లో బారికేడ్లు, రోప్ పార్టీలు ఏర్పాటు చేశారు. ఫాంహౌస్ పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ భారీ బందోబస్తు పెట్టారు.

**'మమ్మల్ని ఆపుతరా?'.. కేటీఆర్ ఫైర్..**

కాంగ్రెస్ శ్రేణులు ఫాంహౌస్ వైపు వెళ్తుండగా తమను మాత్రం పోలీసులు అడ్డుకుంటున్నారంటూ కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు అండగా నిలిచేందుకు కేటీఆర్, హరీశ్‌రావు సహా పలువురు ఎమ్మెల్యేలు అసెంబ్లీ నుంచి ఎర్రవల్లి బయల్దేరారు. బొల్లారం వద్ద పోలీసులు అడ్డుకోవడంతో నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వాహనాలను నిలిపేయడంతో కేటీఆర్, హరీశ్‌రావు పాదయాత్రగా ముందుకు కదిలారు. చివరకు పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని వేర్వేరు పోలీస్ స్టేషన్లకు తరలించారు.

**బోయిన్‌పల్లి దగ్గర బిగ్ బవాల్!**

కేటీఆర్‌ను బోయిన్‌పల్లి, హరీశ్‌రావును జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో గులాబీ శ్రేణులు అక్కడికి భారీగా చేరుకున్నాయి. అదే టైమ్‌లో కాంగ్రెస్ కార్యకర్తలు రావడంతో సీన్ ఒక్కసారిగా సీరియస్ అయింది. ఇరువర్గాల మధ్య నినాదాలు, తోపులాటలు, ఘర్షణలతో టెన్షన్ నెలకొంది. ఎర్రవల్లి వద్ద కూడా కాంగ్రెస్--బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య ఘర్షణ వాతావరణం ఏర్పడినట్లు తాజా సమాచారం.

**పైసా కూడా ఇవ్వలే!.. కేటీఆర్ కౌంటర్**

దళితులపై కాంగ్రెస్‌కు నిజంగా ప్రేమ ఉంటే దళితబంధు హామీలు, ఎస్సీ--ఎస్టీలకు కాంట్రాక్టుల్లో 30 శాతం వాటా వంటి హామీలను అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీల అమలుపైనా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. మరోవైపు మహిళా ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అంశాన్ని ప్రస్తావిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి 'డైవర్షన్ పాలిటిక్స్' చేస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు.

**ఫాంహౌస్ దగ్గర ఫుల్ ఫోర్స్.. పాలిటిక్స్ ఫుల్ హీట్!**

ఒకవైపు కాంగ్రెస్ ముట్టడి.. మరోవైపు బీఆర్ఎస్ కౌంటర్ ముట్టడి.. మధ్యలో పోలీసుల అరెస్టులు, అడ్డుకోవడాలు, ఘర్షణలు.. మొత్తానికి ఎర్రవల్లి ఫాంహౌస్ ఇష్యూ తెలంగాణ పాలిటిక్స్‌లో మరోసారి మంట రాజేసింది.



## అరెస్టులతో రచ్చ..

**అంబర్ పేట గులాబీ దండు ఖతర్నాక్ కౌంటర్!**

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 8:**

కేటీఆర్, కాలేరు వెంకటేశ్ అరెస్టులపై బీఆర్ఎస్ నేతలు గరం గరం అయ్యారు. కేసీఆర్ ఫామ్‌హౌస్‌పై కాంగ్రెస్ నేతలు దాడికి యత్నించారన్న సమాచారంతో పరిస్థితి చూడటానికి వెళ్తున్న బీఆర్ఎస్ నేతలను అడ్డుకుని అరెస్టు చేయడం ఏం ఇన్సాఫ్ అని ప్రశ్నించారు. ఎర్రబోలు నరసింహారెడ్డి, శ్రీరాములు, ముదిరాజ్ రామారావు యాదవ్, లింగం యాదవ్ తదితరులు మాట్లాడుతూ.. పార్టీ నేతలను పరామర్శించేందుకు పోవడం కూడా నేరమేనా అని నిలదీశారు. దాడికి యత్నించినోళ్లను వదిలేసి బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేయడం పక్కా రాజకీయ కక్షసాధింపు అని ఆరోపించారు.అరెస్టులతో గులాబీ దండు బెదిరేది లేదని తేల్చిచెప్పారు.

## స్మార్ట్ కార్డుల కోసం క్యూ..
## అంబర్‌పేటలో ఫుల్ రచ్చ!



**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 8**

: అంబర్‌పేటలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఫుల్ జోష్‌లో నడుస్తోంది. మంగళవారం రెండో రోజూ మహారాణా ఫంక్షన్ హాల్‌కు వేలాది మంది లబ్ధిదారులు తరలొచ్చి బారులు తీరారు. రేషన్ షాప్ నెంబర్ల ఆధారంగా స్పెషల్ కౌంటర్లు పెట్టి కార్డుల పంపిణీని సాఫీగా నడిపించారు. మొత్తం వ్యవహారాన్ని అంబర్‌పేట సర్కిల్ ఏఎస్‌వో దీప్తి దగ్గరుండి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ నిరంతర ప్రక్రియ అని తెలిపారు. ఎవరికైనా ఇంకా కార్డు అందకపోతే టెన్షన్ పడాల్సిన పనిలేదని, తదుపరి దశల్లో కార్డులు అందజేస్తామని స్పష్టం చేశారు. దీంతో లబ్ధిదారులు ఊపిరి పీల్చుకున్నారు.




**"లొల్లి చేస్తే భయపడను బాయ్!".. స్పీకర్ ఫైర్!**

2 లో




**మోదీ ఎంట్రీకి ముందే సీన్ రివర్స్!**

2 లో



**ఇండియన్ అమెరికన్ల ఓటు.. డెమోక్రాట్ల వైపే ఫుల్ మొగ్గు!**

2 లో



**అమెరికాలో టెక్కీ.. మెహందీతో దుమ్మురేపి గంటకు రూ.9,500!**

3 లో



## చిల్లర రాజకీయం.. కేసీఆర్ ఇంటిమీదికి వేల మందా: కేటీఆర్

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8:**

సీఎం రేవంత్‌రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫుల్ ఫైర్ అయ్యారు. క్రిమినల్ మైండ్‌సెట్ ఉన్న ముఖ్యమంత్రి తెలంగాణకు రావడం దురదృష్టకరమంటూ ఘాటు కామెంట్స్ చేశారు. తమ మహిళా ఎమ్మెల్యేలు సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డిపై దాడి చేసి, ఇప్పుడు స్పీకర్‌ను అడ్డం పెట్టుకుని చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. తాతా మధు స్పీకర్‌ను ఉద్దేశించి మాట్లాడలేదని.. అయినా కేసీఆర్ ఆదేశాలతోనే విచారం వ్యక్తం చేసి, వ్యాఖ్యలను ఉపసంహరించుకున్నారని కేటీఆర్ తెలిపారు. అయినా ఈ ఇష్యూను పట్టుకుని రాజకీయ లాభం కోసం కాంగ్రెస్ నేతలను రెచ్చగొట్టి, పోలీస్ ఎస్కార్ట్‌తో గజ్వేల్‌లో కేసీఆర్ ఇంటిమీదికి వేల మందిని పంపించారని ఆరోపించారు. ఇదంతా రాజకీయ కక్షసాధింపేనని మండిపడ్డారు.

## స్పీకర్‌పై కామెంట్స్.. ఇద్దరు ఎమ్మెల్సీలకు సస్పెన్షన్ షాక్!

**ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8:**



స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యల ఇష్యూపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్‌రెడ్డికి సస్పెన్షన్ షాక్ తగిలింది. మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ఇద్దరినీ సెషన్ మొత్తం సస్పెండ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు సస్పెన్షన్ తీర్మానం పెట్టగా.. మూజువాణి ఓటింగ్‌తో తీర్మానం పాస్ అయ్యింది. ఇదే వ్యవహారంపై అసెంబ్లీలోనూ క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేస్తూ తీర్మానానికి ఆమోదం లభించింది. మంత్రి దామోదర రాజనర్సింహ తీర్మానం ప్రవేశపెట్టారు. స్పీకర్ గౌరవానికి భంగం కలిగించే వ్యాఖ్యలను సభ ?
తీవ్రంగా ఖండించింది. సభా మర్యాదలకు విరుద్ధంగా వ్యవహరించడాన్ని, మహిళల ఎదుట అసభ్యకర ప్రవర్తనను కూడా సభ తప్పుబట్టింది.

## బగ్గీఖానా సీసీ రోడ్డు.. మహాలక్ష్మి రామన్‌గౌడ్ స్పాట్ విజిట్!

**ఇయ్యాల్టి న్యూస్, అంబర్ పేట, సెప్టెంబర్ 8:**



హిమాయత్‌నగర్ డివిజన్ బగ్గీఖానాలో కొత్తగా వేసిన సీసీ రోడ్డును మాజీ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్‌గౌడ్ పరిశీలించారు. స్థానికులతో ముచ్చటించి రోడ్డు పనులపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నారు. పనులు పూర్తిచేసిన సందర్భంగా సంబంధిత సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. రోడ్డు పనులకు సహకరించిన మాజీ కార్పొరేటర్‌కు బస్తీవాసులు, నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను కూడా ఆమె అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో బస్తీ అధ్యక్షులు పూర్ణచందర్, బాలకిషన్, నదీమ్, జోసెఫ్, అలీ, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.

# చమురు మంట.. మార్కెట్ ధమాల్!

## సెన్సెక్స్ 555 పాయింట్లు డౌన్!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:అంతర్జాతీయ మార్కెట్లలో క్రూడ్ ధరలు భగ్గుమనడం.. జియోపాలిటికల్ టెన్షన్లు కంటిన్యూ కావడంతో దేశీ స్టాక్ మార్కెట్లు వరుసగా రెండో రోజు ధమాల్ అయ్యాయి. సెన్సెక్స్ 555.23 పాయింట్లు కోల్పోయి 75,577.58 వద్ద క్లోజ్ కాగా.. నిఫ్టీ 144.05 పాయింట్లు దిగజారి 23,635.10 వద్ద సెటిల్ అయింది. బ్యాంకింగ్, ఫైనాన్షియల్ షేర్లలో అమ్మకాల జోరుతో మార్కెట్‌కు గట్టి దెబ్బ తగిలింది. ఎస్‌బీఐ లైఫ్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ షేర్లు బాగా పడిపోయాయి. అటు ఫార్మా, హెల్త్‌కేర్ రంగాలు కొంత ఊరట ఇచ్చాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు స్వల్ప లాభాల్లో ముగిశాయి. మరోవైపు డాలర్ ముందు రూపాయి 94.81కు జారింది. బ్రెంట్ క్రూడ్ 97 డాలర్ల దగ్గర ఉండటంతో మార్కెట్‌లో ఇంకా ఒడిదుడుకులు తప్పవని నిపుణులు చెబుతున్నారు.



## రాజు కుప్పకూలుడు.. మంత్రి శ్రీహరి సీపీఆర్ రచ్చ!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8:

తెలంగాణ అసెంబ్లీ ఆవరణలో మంత్రి వాకిటి శ్రీహరి మానవత్వం చాటుకున్నారు. నవీన్ మిట్టల్ పీఎస్ రాజు సడన్‌గా కుప్పకూలడంతో మంత్రి వెంటనే అలర్ట్ అయ్యారు. ఏమాత్రం ఆలస్యం చేయకుండా రాజుకు సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడేందుకు ప్రయత్నించారు. వెంటనే వైద్య సిబ్బందిని పిలిపించి ట్రీట్‌మెంట్ అందేలా చూశారు. అంబులెన్స్ రప్పించి హాస్పిటల్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు. కానీ దురదృష్టవశాత్తూ మార్గమధ్యంలోనే అంబులెన్స్‌లో పీవీ రాజు తుది శ్వాస విడిచారు. అత్యవసర పరిస్థితిలో మంత్రి శ్రీహరి వెంటనే స్పందించి సీపీఆర్ చేయడంపై నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు.



# "లొల్లి చేస్తే భయపడను బాయ్!".. స్పీకర్ ఫైర్!

హరీశ్‌కు గడ్డం ప్రసాద్ స్ట్రాంగ్ కౌంటర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8:

సబితమ్మ, సునీతమ్మ, కోవా లక్ష్మి అంటే తనకు ఎంతో గౌరవమని.. వాళ్లు తనకు తోబుట్టువులతో సమానమని స్పీకర్ గడ్డం ప్రసాద్ స్పష్టం చేశారు. సబితమ్మకు జరిగిన ఘటనపై విచారణ చేయాలని తానే చెప్పానని గుర్తు చేశారు. రెండో రోజు అసెంబ్లీలో హరీశ్ రావును ఉద్దేశించి స్పీకర్ గరం అయ్యారు. "ముందు నన్ను అవమానించిన దానిపై మాట్లాడు.. నా తల్లిదండ్రులపై అనుచితంగా మాట్లాడారు. సభాపతినే అవమానించారు. మీరు ఎంత లొల్లి చేసినా నేను భయపడను" అంటూ కౌంటర్ ఇచ్చారు. అటు హరీశ్ రావు కూడా తగ్గేదేలే అంటూ ఫైర్ అయ్యారు. సబితమ్మ గొంతు మగ పోలీసులు పిసికారని ఆరోపించారు. ఫిర్యాదు చేస్తే తమపైనే కేసులు పెట్టారని మండిపడ్డారు. "ఇది గౌరవ సభ కాదు.. కౌరవ సభలా మారింది. కౌరవులకు పట్టిన గతే కాంగ్రెస్‌కు పడుతుంది" అంటూ హరీశ్ రావు ఘాటు వ్యాఖ్యలు చేశారు.



## డైవర్షన్ పాలిటిక్స్ ఏందీ బాయ్.. హరీశ్ రావు ఫైర్! ఆరు గ్యారెంటీలపై గరం గరం!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8:

కాంగ్రెస్ సర్కార్‌పై బీఆర్ఎస్ నేత హరీశ్ రావు గరం గరం అయ్యారు. "ప్రజల ముచ్చట్లు సభలో చర్చించకుండా.. డైవర్షన్ పాలిటిక్స్ చేస్తరెందుకు?" అంటూ సర్కార్‌పై ఫైర్ అయ్యారు. వెయ్యి రోజులు దాటినా ఆరు గ్యారెంటీలు ఫుల్‌గా అమలు కాలేదని, ఇచ్చిన హామీలపై ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. కరెంటు కటకట, సాగునీరు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతులు నష్టపోతున్నారని మండిపడ్డారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ ఆలస్యం,

జాబ్ నోటిఫికేషన్లు రాక నిరుద్యోగుల ఇబ్బందులపై సర్కార్ సమాధానం చెప్పాలన్నారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల వ్యవహరించిన తీరును ఖండించారు. "గొంతు నొక్కి.. బాధితులపైనే కేసులా?" అంటూ ప్రశ్నించారు. అసెంబ్లీని కక్షల పంచాయితీ కాకుండా.. ప్రజా సమస్యలపై చర్చించే వేదికగా నడపాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## స్పీకర్‌పై మాటలేంది బాయ్.. సీతక్క ఫైర్.. సభలో కన్నీళ్లే కన్నీళ్లు!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8



:స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన కామెంట్లపై మంత్రి సీతక్క గరం గరం అయ్యారు. "దళిత బిడ్డ స్పీకర్ కుర్చీకి గౌరవం ఇవ్వకపోగా.. చనిపోయిన తల్లిపై అంత గలీజ్ భాష ఏందీ?" అంటూ సభలోనే ఎమోషనల్ అయ్యారు. సీతక్క ఆవేదన చూసి స్పీకర్ ప్రసాద్ కుమార్ కూడా కన్నీళ్లు పెట్టుకోవడంతో సభలో సీన్ సీరియస్‌గా మారింది. అటు సబితా ఇంద్రారెడ్డి ఘటనపైనా సీతక్క బీఆర్ఎస్‌పై నిప్పులు చెరిగారు. "మహిళలను ముందు పెట్టుకుని పాలిటిక్స్ చేయడం ఏంది?" అంటూ మండిపడ్డారు. మహిళా పోలీసులపై దురుసుగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ దేవాలయం లాంటిదని.. ఇలాంటి వ్యవహారాలపై బీఆర్ఎస్ నేతలు ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు.



## మోదీ ఎంట్రీకి ముందే సీన్ రివర్స్!

బీకేసీలో ఇద్దరు అనుమానితులు అదుపులో.. నకిలీ పీఎంవో ఐడీ, గన్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:

ముంబై బీకేసీ లో ప్రధాని మోదీ పర్యటనకు కొన్ని గంటల ముందు సెక్యూరిటీ సీన్ హీటెక్కింది.. నీతా ముఖేష్ అంబానీ కల్చరల్ సెంటర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇద్దరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకడు తనను పీఎంవో ఆఫీసర్‌గా పరిచయం చేసుకున్నట్లు సమాచారం. అతడి వద్ద ప్రధాని కార్యాలయానికి చెందినట్టుగా ఉన్న ఫేక్ ఐడీ కార్డు దొరికింది. రెండో వ్యక్తి బాడీగార్డ్‌గా నటించగా.. అతడి వద్ద గన్ ఉన్నట్లు పోలీసు వర్గాలు తెలిపాయి. 24 ఏళ్ల రోహన్ పరేఖ్ పేరుతో నకిలీ ఐడీ ఉన్నట్లు గుర్తించారు. జియో వరల్డ్ సెంటర్‌లో గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్–2026 ప్రారంభించేందుకు మోదీ రానున్న నేపథ్యంలో ఈ ఘటన కలకలం రేపింది. ఫేక్ ఐడీ, గన్‌తో వేదిక దగ్గరికి రావడం వెనక అసలు మేటర్ ఏంటి అన్నదానిపై ముంబై పోలీసులు ఇద్దరినీ విచారిస్తున్నారు.

## మధు--నవీన్‌కు కోర్టు బిగ్ రిలీఫ్..! పోలీసుల రిమాండ్‌కు నో.. వెంటనే రిలీజ్‌కు ఆర్డర్!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8



:అసెంబ్లీ లొల్లి కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్‌కుమార్ రెడ్డికి నాంపల్లి కోర్టు ఊరట ఇచ్చింది. రిమాండ్‌కు పంపాలన్న పోలీసుల రిక్వెస్ట్‌ను కోర్టు రిజెక్ట్ చేసింది. దీంతో ఇద్దరినీ వెంటనే రిలీజ్ చేయాలని ఆదేశించింది. స్పీకర్‌పై అనుచిత కామెంట్లు, డ్యూటీలో ఉన్న పోలీసులపై దాడి చేశారన్న ఆరోపణలతో పోలీసులు వీరిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. ఇరువైపుల వాదనలు విన్న న్యాయస్థానం.. పోలీసుల రిమాండ్ పిటిషన్‌ను తోసిపుచ్చింది. అయితే ఇద్దరూ చెరో రూ.10 వేల పర్సనల్ బాండ్ సమర్పించాలని ఆదేశించింది. కోర్టు ఆర్డర్‌తో మధు, నవీన్‌కుమార్ బయటకు రానున్నారు. అసెంబ్లీ దగ్గర జరిగిన ఘటనలో పోలీసుల యాక్షన్‌కు కోర్టు తీర్పు షాక్ ఇచ్చినట్టయింది.



## హౌతీల దాడులు.. సౌదీలో గుబులు! మక్కా డీల్‌తో పాక్--టర్కీ దిగుతయా?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:

మిడిల్ ఈస్ట్‌లో టెన్షన్ పీక్స్‌కు చేరింది. అమెరికా--ఇరాన్ వార్ ఓ వైపు.. ఇరాన్ ప్రాక్సీ హౌతీలు మరోవైపు సౌదీపై మిస్సైల్స్, డ్రోన్లతో దాడులు షురూ చేశారు. ఖమీస్ ముషైత్, జజాన్, నజ్రాన్ ప్రాంతాల్లోని సివిల్, ఎకనామిక్ సెంటర్లను టార్గెట్ చేయడంతో 73 మంది గాయపడ్డారు.. ఇందులో పిల్లలు, మహిళలు కూడా ఉన్నారు. సౌదీ ఆయిల్ ఇన్‌ఫ్రాపై కూడా హౌతీలు గురిపెట్టారు. ఇదిలా ఉండగా సౌదీ, పాకిస్తాన్, టర్కీ మధ్య కుదిరిన 'మక్కా జాయింట్ డిఫెన్స్ అగ్రిమెంట్' ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఒక దేశంపై దాడిని మూడు దేశాలపై దాడిగానే పరిగణిస్తామని ఒప్పందంలో పేర్కొన్నారు. మరి సౌదీపై హౌతీల దాడులకు పాక్, టర్కీ ఎప్పుడు రంగంలోకి దిగుతయ్? సైనిక సాయం ఇస్తయా.. లేక సీన్‌ను డిప్లమాటిక్‌గా హ్యాండిల్ చేస్తయా.. అనేదే ఇప్పుడు అసలు ట్విస్ట్..

## వీసా గోల్‌మాల్.. యూట్యూబర్ రమానందనకు చిక్కులు!

పీఎస్‌లో విచారణ.. వరుస కేసులతో హంగామా!

ఇయ్యాల్టి న్యూస్, హైదరాబాద్, సెప్టెంబర్ 8




:వీసా, ఫారిన్ జాబ్‌ల పేరుతో పైసలు వసూల్ చేసి మోసం చేశారన్న ఆరోపణలతో ప్రముఖ యూట్యూబర్ రమానందన చిక్కుల్లో పడ్డారు. ఇబ్రహీంపట్నం వీసా చీటింగ్ కేసులో లాయర్లతో కలిసి పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యారు. ఫారిన్ జాబ్ ఇప్పిస్తానంటూ రమానందన దంపతులు తన దగ్గర నుంచి రూ.13 లక్షలు తీసుకుని మోసం చేశారని క్రాంతి కుమార్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. యూకే నుంచి హైదరాబాద్ వచ్చిన వెంటనే విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇవ్వడంతో ఆమె పీఎస్‌కు చేరుకున్నారు. ఇదిలా ఉండగా ప్రకాశం జిల్లా అద్దంకిలోనూ మరో వీసా స్కామ్ కేసు నమోదైంది. 'డెస్టినీ కన్సల్టెన్సీ' పేరుతో వీసా రెన్యువల్, స్పాన్సర్‌షిప్ ఇప్పిస్తామని చెప్పి డబ్బులు తీసుకున్నారని బాధితుల ఆరోపణ. వరుస కేసులతో బాధితులు ఇబ్రహీంపట్నం పీఎస్‌కు క్యూ కడుతున్నారు.

## ఇండియన్ అమెరికన్ల ఓటు.. డెమోక్రాట్ల వైపే ఫుల్ మొగ్గు!

సర్వేలో షాకింగ్ నంబర్స్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:



అమెరికా మిడ్‌టర్మ్ ఎలక్షన్స్ దగ్గరపడుతుండగా.. ఇండియన్ అమెరికన్ ఓటర్లలో డెమోక్రాట్లకే గట్టి సపోర్ట్ ఉన్నట్టు తాజా సర్వే చెబుతోంది. ఓ సర్వే ప్రకారం 66 శాతం మంది కాంగ్రెస్, సెనేట్ ఎన్నికల్లో డెమోక్రటిక్ క్యాండిడేట్లకే ఓటేస్తామని చెప్పారు. రిపబ్లికన్లకు కాంగ్రెస్‌లో 18 శాతం, సెనేట్‌లో 22 శాతం మంది మద్దతు తెలిపారు. రెండు పార్టీలూ తమను పెద్దగా పట్టించుకోవడం లేదని ఓటర్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. అయినా ఓటింగ్‌పై ఆసక్తి మాత్రం మస్తుగానే ఉంది. 90 శాతానికి పైగా రిజిస్టర్డ్ ఏషియన్ అమెరికన్, పసిఫిక్ ఐలాండర్ ఓటర్లు ఓటేయాలని ఫిక్స్ అయ్యారు. రాజకీయంగా యాక్టివ్‌గా ఉన్నామని 66 శాతం మంది చెప్పినా.. పాలిటిక్స్ అంటే కొంత అలసట వస్తోందని తెలిపారు. అమెరికాలో వేగంగా పెరుగుతున్న ఓటర్ గ్రూపుల్లో ఏషియన్ అమెరికన్లు కీలకంగా మారుతున్నారని నిపుణులు పేర్కొన్నారు.

## ఖర్గే ర్యాలీ.. శుద్ధీకరణ రచ్చ!

ఎట్టకేలకు ఎఫ్ఐఆర్.. కాంగ్రెస్ పోరాటం ఫలితం!



ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:

కాంగ్రెస్ పోరాటానికి ఎట్టకేలకు ఫలితం దక్కింది. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే ర్యాలీ తర్వాత ఉత్తరాఖండ్ హల్ద్వానీలోని రామ్‌లీలా మైదాన్‌లో 'శుద్ధీకరణ' జరిగిందన్న ఆరోపణలపై పోలీసులు ఎఫ్ఐఆర్ బుక్ చేశారు. ఈ ఇష్యూపై రాజ్యసభలో ఖర్గే గళం విప్పగా.. లోక్‌సభలో రాహుల్ గాంధీ కూడా సీరియస్‌గా రియాక్ట్ అయ్యారు. వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. తాజాగా న్యాయవాది అంజు ఫిర్యాదుతో గుర్తుతెలియని వ్యక్తులపై హల్ద్వానీ పీఎస్‌లో కేసు నమోదైంది. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిపై కుల వివక్ష, సామాజిక అవమానం, ద్వేషం రెచ్చగొట్టారన్న ఆరోపణలతో కేసు పెట్టారు. ఎస్సీ/ఎస్టీ చట్టంతో పాటు సంబంధిత ఐపీసీ సెక్షన్లు నమోదు చేశారు. ఎస్పీ డాక్టర్ జగదీశ్ చంద్ర దర్యాప్తు చేపట్టనున్నారు. ఇదిలా ఉండగా కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోందంటూ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టింది.

## ఢిల్లీకి పుతిన్ దూకుడు.. మోదీతో మంతనాలు!

ఉక్రెయిన్ వార్‌పై కీలక డిస్కషన్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8



:బ్రిక్స్ సమ్మిట్‌కు హస్తిన రెడీ అవుతుండగా.. రష్యా అధ్యక్షుడు పుతిన్ రెండు రోజుల ముందే ఢిల్లీకి రానున్నారు. శుక్రవారం ప్రధాని మోదీతో ఆయన ద్వైపాక్షిక భేటీ జరగనుంది. ఈ మీటింగ్‌లో రష్యా--ఉక్రెయిన్ వార్, శాంతి ప్రయత్నాలు, వెస్ట్రన్ ఆంక్షలు సహా కీలక అంశాలపై గంభీర చర్చ జరిగే ఛాన్స్ ఉంది. భారత్‌ను రష్యా 'స్ట్రాటజిక్ పార్టనర్'గా అభివర్ణించిన క్రెమ్లిన్.. మోదీ--పుతిన్ బంధం ప్రాక్టికల్‌గా, ఓపెన్‌గా ఉంటుందని తెలిపింది. సున్నితమైన గ్లోబల్ ఇష్యూస్‌పైనా ఇద్దరు నేతలు నిర్మాణాత్మకంగా మాట్లాడుకుంటారని పుతిన్ ప్రతినిధి పెస్కోవ్ చెప్పారు. అటు బ్రిక్స్ కూటమి కాదని.. కామన్ విజన్‌తో కలిసి పనిచేసే దేశాల వేదిక అని స్పష్టం చేశారు. ఉక్రెయిన్ విషయంలో భారత్ చేస్తున్న శాంతి ప్రయత్నాలను రష్యా స్వాగతిస్తోందన్నారు.

ట్రెండింగ్, క్రైం
NEWS
Local 2 GlobaL
https://epaper.eyyaltynews.in/



# కీస్ కోసం కిర్రాక్ రచ్చ.. బిగ్‌బాస్‌లో తొలిరోజే దంగల్!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 8

:బిగ్‌బాస్-10 'దశావతారం' థీమ్‌తో గ్రాండ్‌గా షురూ అయ్యింది. 16 మంది కంటెస్టెంట్లలో 10 మందికి పవర్ కీస్ దక్కగా.. మిగతా వాళ్లలో అసంతృప్తి షురూ! బెడ్రూమ్ యాక్సెస్‌తో పాటు స్పెషల్ పవర్స్ రావడంతో కీస్ సొంతం చేసుకున్నోళ్ల హవా మామూలుగా లేదు. ఇక బిగ్‌బాస్ పెట్టిన 'మహా పరీక్ష'తో హౌస్‌లో అసలు దంగల్ మొదలైంది. ఓటింగ్‌లో రోహిత్ రెడ్ టీమ్ లీడర్ కాగా.. త్రిగుణ్ తన లీడర్‌షిప్‌ను రాంప్రసాద్‌కు ఇచ్చేయడంతో ఆయన బ్లూ టీమ్‌కు సారథి అయ్యారు. అయితే రోహిత్ ఎంపికపై త్రిగుణ్ చేసిన ఆరోపణలతో హౌస్‌లో పెద్ద రచ్చే నడిచింది. ఇక రెండు టీమ్స్ టాస్కులతో అసలు మజా షురూ కానుంది.



# రెడ్ లుక్‌లో షాన్వి.. ఫుల్ స్టన్ చేసిన అమ్మడు!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 8

రెడ్ గ్లామరస్ లుక్‌లో నటి షాన్వి శ్రీవాస్తవ అదరగొట్టింది. స్టూడియో పోర్ట్రెయిట్‌లో ఉంగరాల జుట్టు ఒక భుజంపై జారుతుండగా.. కెమెరా వైపు షాన్వి ఇచ్చిన ఇంటెన్స్ లుక్ మస్త్ అట్రాక్ట్ చేసింది. ఎలిగెంట్ స్టైల్, కాన్ఫిడెంట్ ఎక్స్‌ప్రెషన్‌తో అమ్మడు ఫుల్ ఫిదా చేసేసింది. ఈ లేటెస్ట్ ఫోటో సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఫ్యాన్స్ నుంచి అదిరిపోయే రెస్పాన్స్ తెచ్చుకుంటోంది.



# పూల చీరలో శ్రద్ధా దాస్.. గ్లామర్‌కు కొత్త షేడ్స్!


ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 8:

ఫోటోషూట్‌లో నటి శ్రద్ధా దాస్ అదిరిపోయే లుక్‌తో ఇరగదీశారు. లేత గులాబీ, నారింజ, బూడిద రంగుల పూల ప్రింట్ చీర కట్టుకుని హుందాగా ఫోజులిచ్చారు. చీరకట్టు, స్టైలిష్ లుక్‌తో అమ్మడు ఫుల్ కాన్ఫిడెన్స్‌గా కనిపిస్తూ నెటిజన్ల దిల్ దోచేశారు. సింపుల్‌గా కనిపిస్తూనే గ్లామర్ టచ్‌తో ఫోటోషూట్‌లో శ్రద్ధా దాస్ జోరు చూపించారు. ఆమె లేటెస్ట్ లుక్స్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# 'ఎపిక్'కు 'ఏ' సర్టిఫికెట్.. ఆనంద్-వైష్ణవి జోడీతో హాట్ టాపిక్!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 8:

'బేబీ' హిట్ తర్వాత ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య కాంబోలో వస్తున్న 'ఎపిక్ ఫస్ట్ సెమిస్టర్'పై క్యూరియాసిటీ పీక్స్‌కు చేరింది. '90ం మిడిల్ క్లాస్ బయోపిక్' ఫేమ్ ఆదిత్య హాసన్ తెరకెక్కించిన ఈ యూత్‌ఫుల్



రొమాంటిక్ ఎంటర్‌టైనర్ సెప్టెంబర్ 11న థియేటర్లలోకి రాబోతుంది. రిలీజ్‌కు ముందే సెన్సార్ పూర్తి చేసుకున్న మూవీకి అధికారులు ఊహించని విధంగా 'ఏ' సర్టిఫికెట్ ఇచ్చారు.
18 ఏళ్లలోపు వారికి ఎంట్రీ లేదన్న రూల్‌తో ఈ సినిమా ఏం చూపించబోతుందోనని ఇండస్ట్రీలో గుసగుసలు షురూ అయ్యాయి.
సెన్సార్ సర్టిఫికెట్ పోస్టర్ వైరల్ కావడంతో 'ఎపిక్'పై హైప్ మరింత పెరిగింది.

# పింక్ చీరలో కేతికా.. ఫిదా చేసిన ఫోజులు!



ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 8:

పింక్ కలర్ చీరలో కేతికా శర్మ అదరగొట్టింది. అందమైన చెక్క తలుపు ముందు నిల్చుని, గాలికి రెపరెపలాడుతున్న చీర కొంగును పట్టుకుని స్టైలిష్‌గా పోజిచ్చింది. ఈ అమ్మడి లుక్ చూసి ఫ్యాన్స్ ఫిదా అయిపోతున్నరు. సింపుల్ బ్యాక్‌డ్రాప్‌కు పింక్ చీర కలర్‌ఫుల్ టచ్ ఇవ్వగా.. కేతికా కాన్ఫిడెన్స్‌తో ఇచ్చిన ఫోజులు ఫుల్ వైరల్ అవుతున్నాయి.

# చెర్రీ-సుక్కు మళ్లీ జత.. 'ఆర్ సీ17'కు రంగం రెడీ!

ఇయ్యాల్టి న్యూస్, సిన్మా, సెప్టెంబర్ 8:



'రంగస్థలం' తర్వాత రామ్ చరణ్, సుకుమార్ కాంబోలో వస్తున్న 'ఆర్17'పై ఫ్యాన్స్‌లో మస్త్ క్రేజ్ ఉంది. తాజాగా ఈ ఎపిక్ డ్రామాకు సంబంధించి కిర్రాక్ అప్‌డేట్ బయటకొచ్చింది. డైరెక్టర్ సుకుమార్ పవర్‌ఫుల్ స్క్రిప్ట్ వర్క్ కంప్లీట్ చేసినట్టు టాలీవుడ్ టాక్. కథా చర్చలు ఓ కొలిక్కి రావడంతో లొకేషన్ల వేటతో పాటు ప్రీ-ప్రొడక్షన్ పనులు కూడా షురూ చేసినట్టు సమాచారం. అంతేకాదు.. ఈ ఏడాది డిసెంబర్‌లో రెగ్యులర్ షూటింగ్ మొదలుపెట్టే ప్లాన్‌లో మేకర్స్ ఉన్నారట. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్‌తో ఈ ప్రాజెక్ట్‌ను ప్రతిష్టాత్మకంగా తెరకెక్కించనున్నాయి.

# అమెరికాలో టెక్కీ.. మెహందీతో దుమ్మురేపి గంటకు రూ.9,500!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:



అమెరికాలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా జాబ్ చేస్తూనే ప్రియాంక జైన్ తన టాలెంట్‌తో అదరగొడుతున్నారు. ఖాళీ టైమ్‌లో మెహందీ డిజైనింగ్‌ను పార్ట్‌టైమ్ బిజినెస్‌గా మార్చుకుని గంటకు 100 డాలర్లు.. అంటే దాదాపు రూ.9,500 ఛార్జ్ చేస్తున్నారట. పెళ్లిళ్లు, శుభకార్యాల్లో 10 గంటల బుకింగ్ దొరికితే ఏకంగా రూ.లక్ష వరకు సంపాదిస్తున్నానని ఆమె చెప్పిన వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. అయితే అమెరికాలో ఇన్‌కమ్‌తో పాటు ఖర్చులు కూడా గట్టిగానే ఉంటాయని ప్రియాంక చెబుతున్నారు. ఇండియన్ ఆర్ట్‌కు అక్కడ మంచి రెస్పెక్ట్ ఉందని, స్కిల్ ఉంటే జాబ్‌తో పాటు సైడ్ బిజినెస్‌తోనూ దమ్మున్న సంపాదన చేయొచ్చని ఆమె ప్రూవ్ చేస్తున్నారు.

# మొసలికి ఫీడింగ్.. కేర్‌టేకర్‌కు షాక్ ఎండింగ్!

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:



పార్క్‌లో మొసలికి ఫీడింగ్ ఇవ్వడానికి వెళ్లిన కేర్‌టేకర్‌పై అది ఒక్కసారిగా అటాక్ చేసింది. చేతిని నోట కరుచుకుని నీళ్లలోకి లాగేసింది. దాంతో అతడు గట్టిగా కేకలు వేయడంతో పార్క్ సిబ్బంది పరుగెత్తుకొచ్చారు. అప్పటికే మొసలి అతడిని నడుము వరకు నోట్లోకి లాగేసింది. చేసేదేం లేక సిబ్బంది మొసలిపై కాల్పులు జరపడంతో అది అక్కడికక్కడే చచ్చిపోయింది. కానీ అప్పటికే కేర్‌టేకర్ కాలు తీవ్రంగా గాయపడింది.
వెంటనే హాస్పిటల్‌కు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ భయంకర ఘటనను కొందరు మొబైల్‌లో వీడియో తీసి సోషల్ మీడియాలో పెట్టడంతో ఫుటేజ్ వైరల్ అయింది. వీడియో చూసిన నెటిజన్లు షాక్ అవుతూ రకరకాల కామెంట్లు చేస్తున్నారు.

# మొగడు ఫోన్ ఎత్తలేదని... పెళ్లాం ఏం చేసిందంటే..?

ఇయ్యాల్టి న్యూస్, వెబ్ డెస్క్, సెప్టెంబర్ 8:



భర్త వీడియో కాల్ ఎత్తలేదన్న మనస్తాపంతో ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడిన విషాద ఘటన మహబూబాబాద్‌లో జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. నెక్కొండ మండలం బొల్లికొండకు చెందిన అఖిల(24)కి మూడేళ్ల క్రితం మహబూబాబాద్‌కు చెందిన హుస్సేన్‌తో పెళ్లైంది. వీరికి ఆరు నెలల పాప ఉంది. ఇటీవల పుట్టింటికి వెళ్లిన అఖిల.. పాప ఏడుస్తోందని భర్తకు వీడియో కాల్ చేయగా ఆయన స్పందించలేదు. దీంతో మనస్తాపానికి గురైన ఆమె హస్తినాపురంలోని ఇంటికి చేరుకుని ఎలుకల మందు తీసుకుంది. కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందింది. తల్లి శారద ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ON BEHALFOF RRR MEDIA PVT LIMITED ..2-3-606/49/4.. PATELNAGER.. AMBER PET, HYDERABAD, TELNGANA.. 500013,
EDITOR: RAMANRAJU RATHNA, RNI NO TG/2024/1093.. email:ramannews9@gmail.com..phon 9949152838, 7013794396